REG.No.M.2185 REG-No.N45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

౧౦౫౧ **GOLAKONDA PATRIKA.** HYDERABAD Dn

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర కార్తిక బ॥ ౧౦ శనివారము **15—11—30** | సంచిక ౫౧

(BREAK PILLS)

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవనవంతులుగా జేయును

పలుచబడిన వీర్యమును గట్టిపరచును. ఎక్కువసేపు బలమును కలుగజేసి సంసారసౌఖ్యమునకు అవకాశ మిచ్చును. శరీరమునకు తేజస్సు కలుగజేయును. ఎటువంటి సుఖసంబంధమైన జాడ్యములైనను జేరజాలవు. 1 గంటలో వీటి అద్భుతశక్తిని కనబరచి ఆనందమును కలుగజేసి స్త్రీపురుషులను తనివినొందించు నైరాగి చిట్కా. రసనిమ గంధకాదులు కలిసియులేవు. గొడ్రాండ్రకైనను సంతానము కలుగును. 20 మాత్రల సీసా రు. 2-0-0, 60 మాత్రలు సీసా రు. 5-0-0

సెగలకు జర్మనీ బుడ్డాలు 30 పెట్టె రూ. 2-9-0 పోస్టేజి వేరు. ఆర్యవైశ్య ఆశ్రమం, చికాకోల్ సిటీ, (గంజాంజిల్లా)

స్వరాజ్యమిదుగో! సిల్కు వంటి మజిలీను తాన్లు కొరుచాక!!

45 అంగుళముల వెడల్పు 12 గజములది 6 కమీజులకు సరిపడును. రూ 7-8-0 లు దొరలు మిక్కిలి ప్రీతిగా వాడుచున్నారు. అన్ని కాలములలోను వాడదగినది కప్పుల ఆకారములు వివిధములైనవి 15 అంగుళముల మొదకొలతగల 6 కమీజుల పెట్టె రు 9-0-0 అక్కరలేనిచో ఖరీదు వాపసు చేతుము శ్రీకాకులం మజిలీనులకు పేరువడసినది 7 గజముల 2 చీరెలు రూ 7-8 Gupta & co Chicacole City

బంగారు హనుమ న్మంత్ర కవచము

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మా కవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రమువలచే యెవరి కోరికలు కొనసాగవు? సందేహమున్న వారికి యీ సమయము దాటిపోయిన వెనుక విచారించుట వింతగాదు బ్రహ్మరాక్షసులు, శాకిని, డాకిని భూతాదిసమూహము ఈ కవచము ధరించిన వారిపైపడవు. గొడ్డువాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు సముద్యోగమును, విద్యార్థులకు తెలివితేటలును, [illegible] వశీకరణమును, వ్యాపారులకు లాభమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చుననుటకు సందేహింపనవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును. వేలకొలది యోగ్యతా పత్రికలు మా వద్ద గలవు. మానవులలో యెట్టిశక్తి దాగియున్నదని పురాణములు శోధించు వారికి తెలియకపోదు. త్రిశంకుడు విశ్వామిత్రుని మహాతపశ్శక్తిచే స్వర్గమునకు బంపబడెను విశ్వామిత్రునికి మానవునిని యెల్లరెరింగిన విషయమే, ఈ సమయము మించిపోయినచో [illegible]

రాబోవు సంగతులు ప్రశ్నలకు రూ1 జవాబు చూడు. మేలుబంగారు హనుమాన్ కవచము ఖరీదు రూ 5-0-0 వెండిది 3-0-0 వసిష్ఠరామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలు వస్తు 8-0-0 డిటో రాగిది 2-8-0

పండిట్ ఆర్యవైద్యాశ్రమం, నాగావళివద్ద చికాకోల్ సిటీ (గంజాంజిల్లా)

కలరా కలరా

నలుదిక్కుల కలరా వ్యాపించినను, కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటి చేయుచున్నదో చూడుడు

[illegible] సాహెబ్ మాకిట్లు వ్రాయుచున్నారు —

[illegible] సాహెబ్ [illegible] కలరా [illegible] ప్రాణాలపై [illegible] జిందా తిలస్మాత్ [illegible] ఆరోగ్యమును జెందిరి

దీనినిబట్టి మేము విన్నవించునదేమన అంటువ్యాధులగు కలరా మొదలగునవి సంభవించినపుడు జిందా తిలస్మాత్ యొక్క ఒక చుక్క మొదలుకొని అయిదుచుక్కలవరకు వారివారి వయస్సునుబట్టి త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపుచున్నాము

టెలిఫోన్ [illegible]

కార్ఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచిగూడ, హైదరాబాదు (దక్కన్)

స్థాపితము 1923

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము శాఖలు కాకినాడ హైదరాబాదు దక్కన్

కరెంటు ఎకౌంట్లు: రూ. 100. లుతక్కువ మొత్తములతోను తెరువవచ్చును. జనవరినుండి జూన్ వరకు సం॥ నకు రూ. 21/2%, జూలై నుండి డిసంబరు వరకు సం॥నకు 2/చొప్పునను, నెలసరికనీసపు నిలువ మొత్తములపై వడ్డీయివ్వబడును హాలీ ఎకౌంట్లమీద జూలై నుండి డిసంబరుతో అంత్యమగు ఆరునెలలకు వడ్డీఇవ్వబడదు. ఒక్కొక్కరిపేర ఒక హాలీ ఒకకల్దారు ఖాతా తెరువ వచ్చును.

సేవిఙ్స్ బ్యాంకు ఎకౌంట్లు: రూ. 5తో తెరువవచ్చును. కల్దారు ఎకౌంట్లపై నూటికి సం॥నకు 41/2, హాలీ ఎకౌంట్లపై నూటికి సం॥నకు రూ. 4చొప్పునను, ప్రతినెల 5వ తేదీ మొదలు మాసాంతములోగా, రూ. 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తముపై వడ్డీఇవ్వబడును. ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దార్ ఖాతా తెరవవచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 41/2% ఇవ్వబడును. ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లువివరము, బ్యాంకునందు తెలిసికొనవచ్చును.

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } [illegible] యుంచబడును.

డి. యస్. శాస్త్రి ఎ. ఏ. వర్స్. ఎ. ఐ. బి. } సెక్రటరీ

ఎస్. ఎమ్. ఎన్. [illegible] [illegible]

మీ ప్రాంతములో

ప్లేగు మొదలగునవి

ప్రబలినట్లు యేమాత్రము సూచన లగుపడినను వెంటనే

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి సుప్రసిద్ధ మహామారి నివారకౌషధములగు

హైమాది పానకము

(రిజిష్టర్డు)

శతధౌతఘృతము

అను ఔషధముల దగ్గరుంచుకొనుట శ్రేష్ఠము. ఈ ఔషధములు ముప్పదిరెండు వత్సరములనుండి భారతదేశము నందన్ని ప్రాంతములందును ఉపయోగింపబడు చుండుటే గాక తాలూకా జిల్లా బోర్డులకును, మ్యునిసిపాలిటీలకును, పారిశుద్ధ్య శాఖవారికి నివే శరణ్యములగుచున్నవి వ్యాధి ఎంత తీవ్రదశయందున్ననుయీ మందులు వెంటనే జవాబొసగగును, ప్లేగు ప్రబలి నరకును అగక వెంటనే ఒక్క పెట్టె దగ్గరుంచు కొనుట యుక్తము.

పెట్టె 1 కి రు 1-2-0 మాత్రమే.

ఆయుర్వేదాశ్రమము

151, గోవిందప్ప నాయకవీధి

తపాల పెట్టె 287, మదరాసు.

టెలిగ్రాఫు:— "పండిట్" మదరాసు

ఏజంటు:—

ద రామకృష్ణ ఫార్మసీ [illegible] వీధి సికింద్రాబాదు

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును.

కరీం మోటారు టాక్సీ

[illegible] హైదరాబాదు [illegible]

...ప్రతివాదులు ఒకరికొకరు సొమ్మొసగించుటను చిక్కముగ జరిగినదనియు దీనివలన ఒక మయినరు బాలికకు నష్టము కలుగు చున్నదనియు తెలియుచున్నది. ధర్మశాస్త్రముల నియమములలో బాలికలు తమ్ముగ నుండుటచేతను ఈ విధమైన దుర్మార్గములలో బాలికల క్రయవిక్రయములు జరుగుచుండుట ప్రత్యక్షమగుచున్నది. ఈ అభియోగమునకు అట్టి మనోభావముయొక్క నిదర్శనము కలిగి యున్నందువలన ఆ బాలికను సంరక్షించుట అవసరమయి యున్నది అందువలన జాస్తి పోర్టారి మొదలైన వారి సంరక్షణయందుంచవలయును.

ప్రతివాదుల తరఫున ఆ బాలిక ఇవ్వవలయుననుట రెండవ ప్రశ్న. ఆరపుసాని పక్షమున వివాహ సంస్కారము లన్నియు ధర్మశాస్త్ర ప్రకారము ఆచార ప్రకారము జరుపబడుట చేతను క్రమముగా పోషకుడు ప్రతి అని వాదించినాడు. కాని దరఖాస్తు గుజారు వివాహమయినట్లు విషయము నిరాకరించినాడు. మేము వివాహము పూర్తియగుటకు చేయబడు సంస్కారములగూర్చి విచారించితిమి. సప్తపది స్థాలీపాకము అయినట్లు సాక్ష్యము లేనందున ఇది జరుగనిది వివాహము పూర్తికాదు [మేను ధర్మశాస్త్రము] ౨వ కూర్పు ౧౧౫ పేజి మేనుహిందూలా పేజీలు ... కలకత్తా ౩౨ ...] వేదుసత్య వాజ్మ్యాము ప్రకారము వివాహము ... ప్రామాణ్యమె ... [గోపాలశర్మ] అనుచో వారి పోషణ బంధువులకుండును. మాకే నిదర్శనము లేదు చూపబడలేదు మా అభిప్రాయమున ఇట్టి అజ్ఞలేగూడ నుండజాలవు. పేలమైన బాల్యవివాహము లీలోపలనే ఆచరణకు వచ్చినవి. ప్రస్తుత ధర్మశాస్త్రము లు పరిపూర్ణము కాలేదు. ... అయినచో ఆ పెను ... ఆచారము ... విభిన్న ప్రాంతములచే ... గావింపబడినది. మయినరు భర్తయొక్క పోషకుడు తండ్రి యే కాన అతడే మయినరయొక్క పోషకుడు కూడ నుండును, కాని భార్య వారి అస్తిలోచేరి యుండలేదు కనుక మయినరు యొక్క పోషకుడు దాని కాపాడుటకై దావాచేయజాలడు. ఆచారములగూర్చి అనుభవజ్ఞులగు టి. సిరఘ్రునుగారి సాక్ష్యము గైకొనబడెను, కాని వారు తెలిపిన విషయములు ప్రత్యేక ప్రాంతమునకే సంబంధించియున్నవి ముఖ్యముగ మాకు ఈ బాలిక పోషణగూర్చి ఆలోచించవలసి యున్నది అందుచే ఈ బాలిక సర్వయ్యవద్దనుండ ... జాలదు.

వివాహమయిన సంగతియే అనుమానాస్పదముగ నున్నది. అందుచే ఈ బాలిక సర్వయ్యవద్ద యున్నచో దాని జీవితము నాశనమయిపోవు సూచనలు గలవు వివాహమయిన సంగతి నిజమే యగుచో ఒక అపరిచిత కుటుంబముతో మొదటనే పోట్లాటలు జరిగిన భర్తతన భార్యను పొర్టీలకు ఈ తలిదండ్రుల సంబంధము దృష్టియందుంచుకొనక బాగుగ సవరించుటకు ఇపుడు తగిన శక్తి లేదు అ వరటి జ్ఞానముకూడ లేదు మయినరును ఉంచుటకై నిర్బంధపరచుట దాని మేలు కోరుకొందుటయే యగును కనుక ఈ కారణము వలన మేము ఈ మైనరు బాలికను సర్వయ్య కొసగుటకై తీర్మానింపజాలము. దరఖాస్తు గుజారుగూర్చి యిట్టి ప్రశ్నలు బయలుదేరజాలవు. పిలయాల ఆతడు మయినరు బాలిక యొక్క తండ్రి ప్రకృతి సంబంధమయిన ప్రేమ గలదు. ఎం. రామచంద్రరావుగారి వాజ్మూలము ప్రకారము అబాలిక తండ్రి ఇదేవిధముగ బాలికల క్రయవిక్రయము చేయునని చెప్పినను, మేము మాత్రము మయినరు బాలిక మాట ... ఏదేని ఫలితము లేదు. ఈ బాలికను వయస్సు తప్ప మించిన జ్ఞానము కలిగినను, కాని వివిధ కాలములలో విభిన్నరీతుల చెప్పినది. ఇది వకీలుగారి వాజ్మూలము వలననే తెలియుచున్నది కనుక ఈ కారణముల వలన మేము ఈ బాలికను దరఖాస్తుగుజారుకే యొసగుచున్నాము. సర్వయ్య లేక అతని కుమారునికి బాలికను వివాహమయినట్లు దావా యున్నచో దరఖాస్తుగుజారు ... స్థలముయొక్క న్యాయస్థానములో ... ఈ విషయము ఈ అభియోగములో ప్రాముఖ్యమయినది కాదు.

కనుక

దరఖాస్తు మంజూరు. మయినరు సీతమ్మను తండ్రి యగు దరఖాస్తుగుజారుకు కోర్టు మార్యజారాయి ... ఒప్పగించవలయును, ఈతీర్పు బాలిక విగ్రహస్థాన ... ఆయిన ఖర్చులు దరఖాస్తు చెల్లించవలసియున్నట్లు వ ... వలయును.

వివిధవార్తలు

రాజేంద్రప్రసాదుగారు

బిహారునాయకులును, కాంగ్రెసు నియంతలును, అగు రాజేంద్ర ప్రసాదు గారికి ఆరు నెలల శిక్ష విధింపబడి యుండెను గదా! వీరు హజారీ బాగు జేలు నందున్నారు. శీతిపుడు దమ్మచే బాధపడు చున్నారట.

నవజీవన్ ప్రెస్ వేలము

నవంబరు ౧౩వ తేదిన అహమదాబాదులో నవజీవన్ ప్రెస్ వేలం పాడుటకై ప్రయత్నించగ కొనేవారెవరును రానులేదు.

బొంబాయి అరెస్టులు

మండ్వీబజారులో కాంగ్రెసు సంఘమునకు గృహమిచ్చిన జోషీగారు అరెస్టు చేయబడిరి. వీరికి ౬ నెలల కఠినశిక్ష నొసగబడినది. విదేశ వస్త్ర దుకాణముల వద్ద పికెటింగు చేయుచున్న ఇరువురు స్త్రీలు అరెస్టు చేయబడిరి.

నెహ్రూగారి ఆరోగ్యము

పండిత మోతీలాల్ నెహ్రూగారి కింకను నోటివెంట కఫములో నెత్తురు పడుచున్నది. వీరు కలకత్తాకు వెళ్లి యచటి వైద్యులతో పరీక్ష గావించెదరు. దేహస్వాస్థ్యము గలగినచో సింగపూరు సముద్రయాత్ర మొనర్చెదరు.

తిలకశిలా విగ్రహము

బొంబాయి నగరము నందలి చౌపాటి మైదానమున తిలకు మహాశయుని శిలావిగ్రహము నెలకొల్పుటకు గవర్నరుగా రనుమతి నొసగిరి. „స్వరాజ్యము నాజన్మహక్కు" అను తిలకు గారి వాక్యము కూడ విగ్రహము క్రింద చెక్కబడును.

రైతులకు ఋణము

మైమన్‌సింగ్ (వంగరాష్ట్రము) రైతులకు ౬౫ వేల ఋణ మొసగుటకు ప్రభుత్వము వారను మతించిరి.

మైసూరులో దేశభాషా మూలకవిద్య

మైసూరు విశ్వవిద్యాలయముచే నియమింపబడిన కమిటీవారు మైసూరునందు కన్నడభాష ద్వార విద్యగఱపుటకు సూచించిరి. మున్ముందు విద్యార్థులకు ఉన్నతభాషలో బోధింపబడునట. ముందు రాజకీయ వ్యవహారములు కన్నడ భాషలోనే జరుపవలయునని కమిటీవారు మైసూరు ప్రభుత్వము వారికి సూచించిరి.

పంజాబు రౌలటుచట్టు

నవంబరు ౧౫వ తేదినుండి పంజాబు రాష్ట్రమున క్రిమినల్ ప్రొసీజరుకోడు అమెండుమెంటు ఆక్టు రెండు సంవత్సరముల కొరకు అమలులోనికి తేబడినది.

మహాత్ముని ఆరోగ్యము

మహాత్మును మీరాబాయి గారికి తాము ఆరోగ్యముగ నున్నామనియు, రాటముపై దారము తీయుట ఆనందముగ నుండుననియు, ఈ విషయమున అనుభవము సంపాదించు చున్నామనియు వ్రాసిరి.

అబ్బాసు తయ్యబ్జీ సా॥

గాంధీజీ అరెస్టు అయిన పిమ్మట నాయకత్వము వహించిన అబ్బాసు తయ్యబ్జీ సా॥ నవంబరు ౧౩వ తేదిన విడుదల గావింపబడిరి.

ఒకగృహిణి రాక్షసత్వము

తానుపెంచిన బాలికకు వాతపెట్టుట

కలకత్తాలో శ్రీమతి మానికర్యానను యొక గృహిణి యింట మైనరైన యొకనేపాళదేశపు దిక్కులేని బాలిక యూడిగము జేసి జీవించుచుండెను.

పాలుమారికచే నొకదినమందు పని జేయలేకపోయెను మరెద్దికారణమో గాని యాగృహిణి కుపితురాలై యినుపకడ్డీని యెఱ్ఱగ కాల్చి యాదిక్కులేనిబిడ్డను పట్టుకొని కుయ్యోయని యఱచుచుండగ పొట్టపైని వీపుపైని వాతలుబెట్టినదట. దీనినిబట్టి యాయమ్మ యెంతకఠినహృదయురాలో పాఠకమహాశయులే గ్రహింపవచ్చును. ఈ విషయము పోలీసువారికి తెలియగనే క్రింది కోర్టులో కేసును ఫైలుజేసియుండిరి. కోర్టాధికారులు విచారించి బెంగాలు చిల్డ్రిన్సుచట్టముక్రింద ౯ వారములు ౩౨౪ సె॥ క్రింద ౬ నెలలు కఠినశిక్ష విధించియుండిరి. అంతట ఆమె హౌరా అడిషనల్ సెషన్సుకోర్టులో అప్పీలు జేసినది. ఇట్టి దుండగ మాచరించిన యారాక్షస స్త్రీయందు నిర్దయుడైన న్యాయమూర్తులంతట అప్పీలు కొట్టివేసిక్రిందికోర్టు వారి తీర్పునే నిర్ధారణ జేసిరట.

రౌండు టేబిల్ సభ అసమ్మతి

లండను.

ఈనెల ౧౩ నాడు లండనులో రౌండుటేబిలు సభపట్ల అసమ్మతిని తెలుపుచు భారతదేశ కాంగ్రెసు పక్షమునను, సామ్రాజ్య ప్రతికూల సంఘము వారును ఊరేగింపు జరిపి బహిరంగసభ సమావేశపరచిరి.

బొంబాయి

రౌండుటేబిలు సభపట్లఅసమ్మతి తెలుపుచు హర్తాళము జరిపిరి. యుద్ధసంఘమువారు ఊరేగింపు తీయదలచగా పోలీసువారు నిషేధించుచు ఆజ్ఞ వంపిరి. కాని ఈ శాసనమును ధిక్కరించుచు సరిగా రౌండుటేబిలు సభ సమావేశమగువేళ ఊరేగింపును ప్రారంభించిరి. పోలీసు లడ్డగించిరి. కాని సమూహము చీలి ప్రతి వీధిరిలోనుయూరేగింపులు జరిగెను. సిక్కులు యూరేగింపుదీసి సెక్రటరేటు భవనమున జాతీయ పతాకము నెలకొల్పిరి. పోలీసు ప్రజలను తరిమిరి.

ఆజాదు మైదానము వద్దను, సెక్రిటరేటు కార్యాలయము వద్దను పోలీసువారు లాఠీప్రయోగించుటచే ౩౫ గురికి గాయములు తగిలెను. యుద్ధ సంఘాధ్యక్షుడును, యిద్దరు సభ్యులును. మొత్తము ౩౫ మందిని అరెస్టు చేసిరి.

కలకత్తా

రౌండుటేబిల్ సభను గురించి కిచటనుకొన్ని కాంగ్రెసు సంఘము వారిచేనను, ఇతర సంఘముల వారిచేతను హర్తాళము చేయబడెను. పోలీసువారు ప్రజా సమూహమును చెదరగొట్టిరి. ... మంది అరెస్టుచేయబడిరి. ... ఊరేగింపులు తీయబడెను, వివిధ పార్కులలోను సభలు జరిగెను. పోలీసువారు లాఠీ ప్రయోగము గావించిరి. మొత్తము ౭౫ మంది అరెస్టు చేయబడిరి. కార్పొరేషను వారిచే రౌండుటేబిల్ సభ నిరసన తీర్మానము గావింపబడెను.

కరాచి

రౌండుటేబిలుసభపట్ల నిరసనము తెలుపుచు హర్తాళ్ యొనరింపబడెను.

గ్రామసమాచారము

కోడంగల్

[స్వకీయ విలేఖరి]

కాలస్థితి

[illegible]

కేశవ వాచనాలయము

[illegible]

ఈ. శ్రీ మల్లాది వశ్వేశ్వరరావు గారు అధ్యక్షులు
౨. శ్రీ ఉన్నవ సాంబశివరావు గారు ఉపాధ్యక్షులు
౩. వందిమాను దత్తాత్రేయరావు కార్యదర్శి
౪. కొమల రామయ్యగారు కోశాధికారి

కార్యనిర్వాహక సభ్యులు

౫. లోకస్థి రాఘవేంద్రాచారిగారు
౬. అగ్గమాను వెంకటాచారిగారు
౭. భాస్కరకుమ బసవరావుగారు
౮. కోటేశ్వర విద్యాభ్యాసగారు
౯. అక్కా విలాచారిగారు

సభాకార దినసము

[illegible]

మిర్యాలగూడెము

[స్వ విలేఖరి]

శ్రీ అనంతచింత కృష్ణరావు తహసీలుదారుగారు

[illegible]

కరీంనగరము

(స్వకీయ విలేఖరి)

మహారాజాబహదురు పర్యటనము.

[illegible]

ఉన్నతపాఠశాల పరిశీలన.

[illegible]

మోటారు కంపెని విందు.

[illegible]

న్యాయస్థానవార్తలు

ఉస్మానియా హైకోర్టు

జస్టిసుమస్తేఫిరా

[illegible]

[illegible]

న్యాయవాదులు

[illegible]

భారత రాజ్యాంగ విధానము

ఇండియా ప్రభుత్వ సూచనలు

బాధ్యతాయుత పరిపాలనమునకు మార్గమేర్పరుచవలయును.

ఇండియా ప్రభుత్వమువారు ఇండియామంత్రికి పంపిన భారతరాజ్యాంగ విధానము యొక్క సూచనలు నవంబరు ౧౩ వ తేదీన ప్రకటింపబడినవి. భారతదేశమందు స్వాతంత్ర్య వాంఛ ప్రబలుచున్నదనియు అందుచే పాశ్చాత్య దేశములతో సమానస్థానము వాంఛింపబడుచున్నదనియు తెలుపబడినది.

పాతకాలము గతించియున్నది. కాలము గడచిపోయినది. కనుక ప్రజలకు నవ చైతన్యము వారి అభిప్రాయములు తెలిసికొనవలయును. కనుక భారతదేశమునకు బాధ్యతాయుత ప్రభుత్వము నగుటకు పునాదులు వేయవలయును.

కేంద్ర ప్రభుత్వమునకును, శాసనసభలకును, మంచి సంబంధముండవలయును. దీనివలన బాధ్యతాయుత పరిపాలనమేర్పడుటకు మార్గమేర్పడవలయును. బాధ్యత గవర్నరు జనరలుపై నుండవలయును. వీరిసహాయమునకై మువ్వురు ప్రభుత్వ సభ్యులుండవలయును.

శాసనసభల కెన్నుకొనబడినవారినుండియే ప్రభుత్వ సభ్యులుగ నామినేటు చేయవలయును. శాసనసభల కాలపరిమితి ౫ సంవత్సరములుండవలయును.

న్యాయమూర్తులనియమించుటకు ముఖ్యముగ [illegible] ప్రతినిధి ౧౦ మందికి నుండవచ్చుననియు, ప్రత్యేక నియోజక పద్ధతి తొలగించుటకు ఆ జాతులయొక్క శాసనసభయందలి మూడు పాళ్ల ప్రతినిధులు అంగీకరించవలయుననియు, ఆంగ్లో ఇండియనులకు యూరోపియనులకును, ప్రత్యేక నియోజక స్థానములుండవలయుననియు సూచించబడినది.

పశ్చిమోత్తర ప్రాంతములయందు ౩౦ లేక ౪౦ ప్రతినిధులుగల శాసనసభ నుండవలయును. ఇచ్చట సంస్కరణములు ప్రవేశపెట్టవలయును.

బర్మాను భారత ప్రభుత్వపాలనమునుండి వేరు పరుచవలయును.

గవర్నరు జనరలుకు భారత శాసనసభపై అత్యవసర అధికారము యుండవలయును. శాసనసభలో ౨౮౦ ప్రతినిధులుండవలయును. వీరిలో ౧౫౦ మంది ఎన్నుకొనబడినవారు వీరిలో ౮౦ మంది ముసల్మానేతరులు. ౫౭ మంది ముసల్మానులు. ౩ గురు సిక్కులు. ౧౫ గురు యూరోపియనులు. మిగత ౫౦ లో ౧౭ గురు [illegible]. ౧౧ గురు వర్తకులు. ౩౫ గురు నామినేటు సభ్యులు. సెటిల్మెంటు ౭ సంవత్సరములకొకసారి ఎన్నికలు జరుగవలయును.

స్వదేశ సంస్థానవిషయములో అఖిలభారత శాసనసభ యేర్పడు ప్రయత్నము చేయవలయును. ఇందులో బ్రిటిష్ ఇండియా స్వదేశ భారత ప్రతినిధులుండవలయును. రాజప్రతినిధికే స్వదేశ సంస్థానములపై సంపూర్ణ అధికారముండవలయును. ఇతర విషయములకై సైన్యము నివేశము [illegible] ఉండవలయును.

ఇపుడే చేరిన వార్తలు

రౌండు టేబిల్ సభా సమావేశము సోమవారము నాడుకూడను జరుగును.

బొంబాయి [illegible] సమయమునకు క్రైస్తవులగు జోసెఫ బీవి గారు ౧౬ వ అధ్యక్షులుగ నియమింపబడిరి.

ఇండియన్ సివిల్ సర్వీస్ అభ్యర్థులు

గత ఆగష్టు నెలలో జరిగిన ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలో ౨౧ మంది హిందువులును, ౨ రు పార్సీలును, ౧ ముసల్మానును, కృతార్థులైరి. కనుక వీరిలో ౧౯ గురు ౧౯౩౦ సం॥ లో పరీక్ష జరిపి నియోగింపబడుదురని ప్రభుత్వమువారు ప్రకటించిరి.

నూతన సైన్యాధిపతి

సర్ ఫిలిప్ చెట్వుడ్ గారు నవంబరు ౧౩ వ తేదిన భారత దేశమునకు బయలు దేరిరి.

భారతీయ ప్రతినిధుల ఇష్టగోష్ఠి సభ

నవంబరు ౧౪ వ తేదిన భారతీయ ప్రతినిధుల ఇష్టగోష్ఠి సభ సర్ ఆగాఖాన్ గారి యాజమాన్యమున జరిగెను. ఇందు మహాసభ యొక్క ప్రారంభ సభయొక్క కార్యక్రమము గూర్చి ఆలోచింపబడెను. ఆలోచన సంఘమునకు చింతామణి గారు ఎన్నుకొనబడిరి. నేడు భారతీయ ప్రతినిధుల మరియొక సభ జరుగును.

బజారు ధరలు

కోఠారపు లక్ష్మీనరసయ్య సాహు
(ఉస్మాన్‌గంజ్)

(ఆయా వస్తువుల ప్రక్కవేసిన సూచకములెప్పుడు మిగతవానిధర ఒక పల్లాకని గ్రహించునది. పల్లాకు ౧౨౦ సేర్లు.)

కార్తీక బ ౧౦ శనివారము

సాకరాం పాకవి	౨౦ ౨౧ గోస్తని	౧౩—౧౭
కిష్టాడి ,,		౨౧—౨౨
ఇలాయిచిపలుకు ,,	౧౯	౧౦—౮౦
తెకపన్నలు		౨౧—౨౨
గవ్వడ		౧౪—౧౮
పిష్టాడి		౨౬—౩౬
ఆ[illegible]లు		౨౧—౨౨
రామపాగరాలు	౧౯	౧౯ ౪ ౦
ముక్కుగోధుమలు		౧౪—౧ ౦
జలాబ్దాలు ,,		౧౪ ౮ ౧౮ ౦ ౦
జొన్నలు తెల్లవి		౯—౮ ౦
,, పచ్చవి		౫ ౪ ౦
తెలుపలు నల్లవి		౬ ౦ ౦
౨. ధాన్యములు: పప్పులు		
కందిపప్పు పెద్దది		౧౯—౨౦
,, చిన్నది		౧౮ ౦ ౦
శనగపప్పు		౧౧ ౪ ౦
మినుములు		౧౨—౪ ౦
శనగలు		౧౫ ౪ ౦
ఉలవలు		౯ ౪ ౦
పెసలు కొత్తవి		౧౨ ౮ ౦
కందులు		౧౪ ౨ ౦
అలసందలు		౧౧ ౪ ౦
౩. నూనెవస్తువులు		
నువ్వులు		౧౩ ౧౯
ఆముదము		౭౦ ౦ ౦
మంచినూనె		౩౬ ౦ ౦
నెయ్యి నెం ౧		౬౨ ౦ ౦
,, నెం ౨		౩౫ ౪౦ ౦ ౦
వేరుసనగనూనె		౨౯ ౦ ౦
౪. చిల్లరవస్తువులు		
ఉల్లిగడ్డ		౫౬
పసుపు		౨౨ ౮ ౦
బెల్లము		౨౪ ౨౬ ౦ ౦
చింతపండు		౨౧—౧౦
మెంతులు సే ౧౬కి		౩ ౦ ౦
ధనియాలు సే ౧౬కి		౨ ౦ ౦
ఎల్లిగడ్డ సే ౧౨		౨ ౮ ౦
అల్లము ,,		౧ ౧౨ ౦—౨ ౪ ౦
సన్నమిర్చి		౫౦—౦
చక్కెర మిశ్రీ		౨౯ ౦ ౦

బ్యాంకింగ్

లోహములు

వెండి తు ౧౦౦ కి		౫౪ ౦ ౦
బంగారు తు ౧ కి		౨౬ ౧౨ ౦
సావరన్ ఒకటికి		౧౩ ౧౧ ౦
౫. మారకము		
పౌండ్		౧౩ ౧౦ ౦
కల్దారు	కల్దారు	౧౪ ౯ ౦
ఆవకీ		౨౫—౨ ౧౮

గోలకొండపత్రిక
ప్రమోదూతనామ సం॥ కార్తీక బ॥ ౧౦
శనివారము

రౌండుటేబిల్ సభాప్రారంభము

In their (Indians) prosperity will be our strength, in their contentment our security and in their gratitude our best regard

Queen Victoria's Proclamation

లోగ ప్రకటించినట్లు లండను నగరమునందలి ప్రభువుల సభయొక్క రాయల్ గాలరీసులో భారత దేశరాజ్యాంగ విధానము నిర్ణయించుటకు రౌండు టేబిల్ సభను జార్జిసార్వభౌముడు ప్రారంభించెను. వీరు తమ ప్రారంభోపన్యాసమున తాము సభాచర్యల మిక్కిలి ఆతురతతో వీక్షించుచుందుమని తెలిపిరి. ఈ సభయొక్క అధ్యక్షులగు రామ్సెమెక్డొనాల్డుగారు బ్రిటిషువారి యుద్దేశము భారతీయులలో నైకభావము కలుగచేయుటయని వాక్రుచ్చిరి. సార్వభౌముని యుద్దేశములను ప్రశంసించిరి. ఈ రెండు యుపన్యాసములకు భారత ప్రతినిధులు తగిన జవాబొసగిరి. పాటియాలా మహారాజుగారు విక్టోరియా మహారాజ్ఞి ప్రకటనలోని వాక్యములను జ్ఞప్తికిదెచ్చిరి. సర్ హైదరు నవాజుజంగ్ బహాదురు నిజాంప్రభువుగారి విధేతయున, స్వదేశసంస్థానముల వారుకోరుచున్న విషయములను తేటపరచిరి. గౌరవనీయులగు శ్రీనివాసశాస్త్రి గారు అక్రమ నిరోధములు ప్రబలుచో సార్వభౌముని పట్ల నిర్వహింపవలసిన విధినిషేధములు నిర్వహింప జాలరని నుడివిరి. కాశ్మీరు మహారాజుగారు ఈసభ అపజయముకలుగుచో భారతదేశముతోబాటు బ్రిటనుకు గూడ నష్టముకలుగునని నివేదించిరి.

ఈసందర్భమున బ్రిటిషు ప్రముఖులు విక్టోరియా మహారాజ్ఞియొక్క దిగువవాక్యములు గమనింపవలసియున్నది.—

హైందవులయొక్క శ్రేయస్సేమా బలము వారు సంతుష్టిని బొందుటయే మా క్షేమము వారికృతజ్ఞతయే మాకు లభింపగల యుత్తమ మగు ప్రతిఫలము.

బ్రిటిషువారి యుద్దేశ మిదియే యైయుండిన వారీ సభయందు అధినివేశ పతిపత్తి భారతదేశమున కొసంగ వలయును. దీనిచే భారతీయులందఱును సంతుష్టిజెందెదరు. అప్పుడే భారతదేశము బ్రిటనుకు సహాయపడును. అందువలన బ్రిటనుకు బలముగానుండగలదు. లేనిచో కాశ్మీర మహారాజుగారు సూచించినటుల రెండుదేశములకును నష్టము కలుగకపోదు.

ఈ సందర్భమున ఉదార స్వభావులని ప్రసిద్ధిజెందిన ఇర్విన్ప్రభువు భారతరాజ్యాంగ విధానము గూర్చిసూచనలు గావించియున్నారు. వానినిజూచినచో బ్రిటిషు సామ్రాజ్య శ్రేయస్సు కోరువారికి నిరుత్సాహము కలుగకపోదు. ఈసూచనలుకొన్ని విషయములలో సైమన్ నివేదిక కన్న ముందు పోయినవని నమాట నిజమే. కాని ఇవి భారతీయుల తృప్తి పరచునవికావు. ఇవి ౧౯౧౭ సంవత్సరములో బ్రిటిషువారుచేసిన వాగ్దత్తమునకు వ్యతిరేకముగనున్నవి. నిరంకుశ ప్రభుత్వము కోరువారి అభిప్రాయములకు తగినవిగానున్నవి. ఇవి "క్రమేణ స్వాతంత్ర్య మొసగుపద్ధతికి" అనుకూలముగనున్నవి. జార్జిసార్వభౌముడు వాక్రుచ్చినటుల ప్రపంచములోని దశాబ్దమున స్వాతంత్ర్యేచ్ఛ ప్రబలినది. ఆదేవిధముగ భారతీయుల అభిప్రాయములుకూడ మారుచున్నవి. కనుక ఇపుడు జరుగుచున్న రౌండుటేబిల్ మహాసభను బ్రిటిషు ప్రముఖులుసార్థకపరచి భారతదేశమునకు అధినివేశప్రతిపత్తి నొసంగెదరుగాత!

రహబరెదక్కన్ పత్రికకు సహాయము.

మన ప్రభుత్వమువారు రహబరెదక్కన్ పత్రికకు సహాయము చేయుచున్నందులకు మేము ప్రభుత్వమువారిని, పత్రికాధిపతిగారిని అభినందించుచున్నాము ప్రభుత్వమువారింతవరకు చేయుచున్న సహాయముగాక ఇటీవల రౌండుటేబిల్ సభాసమాచారములను ప్రకటించుటకు రూటరు తంతి వార్తలు తెప్పించుటకు మూడునెలలకు ప్రతినెలకు ఒక వేయి రూపాయి లొసంగుటకును, ఇంకను నూరు సంచికలను ప్రభుత్వపక్షమున కొనుటకును, ప్రభుత్వసభ వారంగీకరించిరని మా సమకాలిక పత్రికయగు "మన్షూరు" వ్రాయుచున్నది. ఇదేవిధముగ మనప్రభుత్వమువారిచే బల్కాన్ యుద్ధసమయమున ఎప్పటివార్తలప్పుడు ప్రకటించుటకై యేర్పాట్లు చేయబడెనట. కాని అప్పుడు ప్రభుత్వమువారాయుద్ధవార్తలను తాము తెప్పించి అన్ని స్థానిక పత్రికకు ప్రకటనార్థము పంపుచుండిరట. ఇదినిజమగుచో ఇపుడు ప్రత్యేకముగ రహబరుదక్కన్ పత్రికకుమాత్రమే రూటరుతంతి వార్తలను తెప్పించుటకై ధనసహాయము నేలచేయవలయును? దీనికేమైన కారణముగలదా? ప్రభుత్వమువారే రూటరుసమాచారములను తెప్పించి అన్నిస్థానికపత్రికలకు పంపకూడదా? ఒక రహబరుదక్కన్ పత్రికయే దేశాభివృద్ధికి పాటుబడుచున్నది కాని ఇతరపత్రికలు ప్రయత్నించుటలేదా? దీనివలన దేశములో దురభిప్రాయము ప్రబలునేమోయని మేముసందేహించుచున్నాము. కావున ప్రభుత్వమువారు తగుకారణములున్నచో ప్రకటించెదరు గాకయని సవినయముగ ప్రార్థించుచున్నాము. రహబరెదక్కన్ యితర పత్రికల కన్న యేవిధముగ మిన్నయో యా విషయమును గూడ ప్రభుత్వవారు రుజువుచేయు బాధ్యత వహించి యున్నారు.

వధువిక్రయము

ఇటీవల మన హైకోర్టునందు వధువిక్రయమునకు సంబంధించిన యొక అభియోగము తేబడినది. దానిని స్థలాంతరమున ప్రకటించియున్నాము. మేమిపుడున్యాయమూర్తులతీర్పుపై అభిప్రాయ మొసగుటకు పూనుకొనలేము. ఆతీర్పులో రాష్ట్రమునందలి ఒక అగ్రజాతిలోనెట్టి దురాచారము ప్రబలుచున్నదో చూపుటకు ప్రయత్నించెదము. న్యాయమూర్తులు సూచించినట్లు నిజాం రాష్ట్రమునందు బ్రాహ్మణజాతిలో బాలికలసంఖ్య తక్కువగుటచే మళయాళము మున్నగు చెన్నరాష్ట్రమునుండి బాలికలనుకొని వివాహములాడుచున్నారు. ఇట్లు తేబడినవారిలో కొందరు క్రిందిజాతులవారని తేలినపిమ్మట జాతిభ్రష్టులగుటయు ధననష్టము పొందుటయు, అవమానముపొందుటయు, మాపాలకు లెటింగిడే యున్నారు. అయినను ఈ వ్యాపారము తగ్గుటలేదు. బ్రాహ్మణులలో బాలికలఱుదైనమాధ్వ వైష్ణవ ఇతరసమాన వర్ణములవారితో అంతశ్శాఖ వివాహము లేలజరుపరాదు? ధనమాన నష్టముకన్న అంతశ్శాఖవివాహములు అయోగ్యములా? అంతశ్శాఖవివాహములగూర్చి శాస్త్రములు సమ్మతింపకున్న బాలికలను పశువులవలెకొని తెచ్చుటకు మనధర్మశాస్త్రము లంగీకరించునా? కనుక ధర్మశాస్త్రజ్ఞులమని చెప్పుకొనెడు వారు దేశసౌభాగ్యమునకై ఈ విషయమున ఆలోచించి బాలికలనుకొని తెచ్చు దురాచారమును నిర్మూలించుటకై ప్రయత్నించెదరు గాక!

స్థానిక వార్తలు

నిజాంకాలేజి పాత విద్యార్థి సంఘము.

సోమవారము నాడు ఈ సంఘసమావేశము జరిగెను దిగువ కార్యనిర్వాహకులు ఎన్నుకొనబడిరి

అధ్యక్షులు	నవాబు మెహిదీ యార్జంగు బహాదురు
ఉపాధ్యక్షులు	ప్రొఫెసర్ హుసేనీ ఖాన్ సా॥
కార్యదర్శి	సయ్యద్ అలీ అక్బర్ సా॥
కోశాధిపతి	కె ఎస్ రాఘవన్ గారు

బన్నెట్ నిధికై ఇంతవరకు చందాలు చెల్లించనివారు వెంటనే పంపుటకై తీర్మానింపబడెను

బాలికా పాఠశాల గ్రాంటు

షంషీరుగంజునందలి శ్రీగజానన బాలికాపాఠశాలకు ఇంకను మూడుసంవత్సరములు గ్రాంటునొసగుట కంగీకరింపబడినది

ప్లేగు రిపోర్టు

అజారు ౯ వతేది

పురానాహవేలి	౨ వ్యా	౧ మ
దబ్లిపురము	౨ ,,	౧ ,,
చదరఘాటు	౨ ,,	
యాకోతుపురము		౧ ,,
మలక్పేట		౧ ,,
ఫత్తదుగట్టి		౧ ,,
సైదులగూడెము	౧ ,,	౧ ,,
సుల్తాన్ షాహి		౧ ,,
గౌలీపురము	౧ ,,	
లాల్ దర్వాజ	౨	
చెంచులగూడెం	౧ ,,	౧ ,,
మొత్తము	౧౨ ,,	౬ ,,

వ్యాధిప్రారంభమయిన నాటినుండి ఈతేదివరకు ౫౧౧ గురు వ్యాధిగ్రస్తులై ౧౬౩ గురు మరణించిరి హెల్తుక్యాంపులలో ౭౬౭౭ గురు ఉన్నారు ౨౨౯౧ గురకు టీకాలువేయబడినది.

బహిరంగ సభల గష్తీ అభివందనపత్రము

బహిరంగసభల గష్తీయు, వ్రాతపాఠశాలల గష్తీయు మేలై పని ప్రభుత్వమువారిచే అభివందించుటకు నవాబుమహబూబ్యారుజంగు బహదూరువారు వానిని అంగీకరించెను. ఈ సభకువచ్చి సమాధానపరచెదరని నమ్మియున్నారు. కార్యక్రమము అనుసరించి పిమ్మట వివరములు ప్రకటింపబడును.

రౌండుటేబిల్ సభా ప్రారంభము

సార్వభౌముని ప్రారంభోపన్యాసము

"మేము భారతదేశము గౌరవమునే కోరుచున్నాము. భారతదేశమున ఏకభావము కడు శీఘ్రముగ గలుగజేయవలయును. వెనుకటి విషయముల మరచుటయే ముఖ్యకర్తవ్యము," అని మెక్డొనాల్డుగారు నుడువుట.

భారత ప్రతినిధులు సార్వభౌమునియొక్కయు, మెక్డొనాల్డుగారి యొక్కయు, ఉన్నతాశయములను ప్రశంసించుట. ప్రతిజాతి సామ్రాజ్య శ్రేయస్సుకొరకే సహకారము సలుపగలదని మన అర్థికశాఖా మంత్రులగు హైదరు నవాజుజంగ్ బహదురు నుడువుట.

నవంబరు ౧౨ వ తేదిన కార్యక్రమము ౫౦ నిమిషములు మాత్రమే జరిగి సమావేశము మరల ౧౭ వ తేది సోమవారమునకు వాయిదా వేయబడెను.

లండన్‌లోను భారత దేశములోను రౌండుటేబిల్ సభపై అసమ్మతి ప్రకటన

లాఠీప్రయోగము—అరెస్టులు

ఆంగ్ల భారత సంబంధ చరిత్రలో మొదటిసారి యాంగ్లమహీపాలుడు భారత సామ్రాట్టు హోదాలో రౌండుటేబిల్‌సభాధ్యక్షతను వహించి యత్యంత ప్రాముఖ్యము వహింపగల విషయములను చర్చింప సమావేశమైయున్న మహాసభవారికి తన యాశీస్సుల నందజేసిరి. ఆంగ్లభారత సంబంధముల సామరస్యమునకు ఇంతింతనరాని గౌరవము నొడగూర్చు నీసభయొక్క ప్రథమ సమావేశము ప్రభువుల భవనమునందలి రాయల్ గ్యాలరీలో రాజుగారి సమక్షమున నవంబరు ౧౨ వ తేదిన మహా వైభవముగా జరిగెను. చరిత్రాత్మకమగు నీసభను జన బృందముచే కిటకిటలాడుచుండెను. సభా ప్రతినిధులకు నిర్ణయింపబడిన స్థలములకు అన్నివైపులయందు ఆంగ్లేయులయందును భారతీయులందును పేరు ప్రఖ్యాతిగాంచిన మహాశయులు పలువురు సమావేశమై యుండిరి. సభా ప్రతినిధులకై యమర్పబడిన వలయాకారమగు బల్లమధ్య రాజుగారి సువర్ణ సింహాసనము ఉన్నతముగా నమర్చబడియుండెను. ఆంగ్ల ప్రధానామాత్యుడును భారత సంస్థానాధిపతులును వారి మంత్రిపుంగవులును సింహాసనమునకు కుడివైపున నాసీనులై యుండిరి. భారత కార్యదర్శియగు బెన్నగారును ఇతర ఆంగ్లప్రతినిధులును సింహాసనమునకు నెడమవైపున నుపవిష్టులై యుండిరి. సింహాసనముకు ముందుభాగమున భారతప్రతినిధులుండిరి. మధ్యాహ్నము పండ్రెండు గంటలకు సార్వభౌముడు ఆంగ్ల ప్రధానామాత్య సహితుడై సభా భవనమునకు వేంచేసిరి. స్పష్టముగాను, సభా భవనమునందు సుస్వరమున ప్రతిధ్వనించు విధమునను సార్వభౌముడు ౮ నిమిషముల పర్యంతము ఉపన్యసించిరి.

సార్వభౌముని ఉపన్యాస సంగ్రహము

"నా సామ్రాజ్యముయొక్క రాజధానినగరమునందు భారత దేశమునందలి సంస్థానాధిపతుల యొక్కయు ప్రజలయొక్కయు ప్రతినిధులకు స్వాగతమిచ్చుటకు దల్చుకున్నందులకు నేను చాల సంతసించుచున్నాను. ఎందరో చక్రవర్తులయుండిన యీ దేశములో చాల భారతీయ విఖ్యాతిగల సభల నెన్నిటినో జరిపియుండిరిగాని భారతదేశము యొక్క భావి రాజ్యాంగ విధానమునుగూర్చి ఆలోచించుటకును ఆవిధానమునకు తగిన మూలాధారములను నిర్ణయించుటలోను పార్లమెంటువారిచే నడుపబడుటకు సమాధానమును కలిగించుటకును నేనుమీరు ఒక స్థలమునందు ఒక గుండ్రబల్లచుట్టును సమావేశమైనట్లు నిదివరకెన్నడును బ్రిటను భారతదేశముల రాజకీయ వేత్తలు కలిసి అట్టిసభను జరిపియుండలేదు.

భారతదేశమునందుమాత్రమేగాక బ్రిటిషుకామను వెల్తుకు సంబంధిన అన్ని దేశములలోను నివసించుచున్న అన్నిజాతులవారిలోనుగూడ జాతీయభావమునకు సంబంధించిన ఆశయములు అతిమురుకుగా వృద్ధినొందసాగినవి. కావున మామూలు ప్రకారము వత్సరములనుబట్టి కాల నిర్ణయము చేయుటకిపుడు వీలులేకుండ పోయినది. నేను నియమించిన స్టాట్యుటరీ కమీషను (సైమనుసంఘము) వారు యిటీవలనే యిట్టి పునరావలోకనమును గావించి నివేదికను ప్రకటించియున్నారు. వారు ప్రకటించిన నివేదిక యిపుడు మీయెదుటనున్నది గాన ఘనతరమగు నీసమస్యను పరిష్కరించుటలో మీరు యీనివేదికను యిదివరకు చేయబడినట్టియు యిపుడు చేయబడగలనట్టియు యితర సూచనలనుగూడ మీకు మంచిఆధారములుగా నుండగలవు.

ఈ సభలో జరుగగల చర్చలను నేను ఆందోళనముతోగాక అధికతరమగు నమ్మకముతోను మిక్కిలి శ్రద్ధగాను అత్యధికమగు సానుభూతితోను నిరంతరమును గమనించుచునే యుందును. భారతదేశమునందు నివసించుచున్న అన్నిజాతుల మతముల సాంప్రదాయముల ప్రజలలోను అధిక సంఖ్యాకులు, అల్ప సంఖ్యాకులు పురుషులు, స్త్రీలు పట్టణవాసులు, కృషీవలులు భూస్వాములు రైతులు బలవంతులు దుర్బలులు ధనికులు, పేదలు మున్నగు నందరియొక్క న్యాయములగు హక్కులనుగూర్చిగూడ నేనాలోచించుచునే యున్నాను ఇట్టి చిన్న తెగలయొక్క హక్కులు పరస్పర బాధ్యతలు మిళితమగుటయును వానిని పరిగణించి నెరవేర్చుటయు స్వపరిపాలనమునకు నిజమగు మూలాధారమనుటకు నాకెట్టి సంశయమును లేదు. ఇట్టి మూలాధారముపై నెలకొనిన భారతభావి పరిపాలనము గౌరవనీయములగువారి ఆశయములను స్పష్టపరుపగలదని నే నాశించుచున్నాను. ఈ ఫలితము నిర్ధారణగా చేకూరుటకు తగిన మార్గము మీచర్చలవలన గోచరింప జేయబడునుగాక? మీరు భారతదేశమునకు ఉత్తమమగు సేవచేసిరి. మీరి సేవవలన నాకు మిక్కిలి ప్రేమాస్పదులగు ప్రజల అయిశ్వర్యమును సౌఖ్యమును అభివృద్ధినొందినవి అని మీ పేరులు చరిత్రయందుస్థిరముగా లిఖింపబడునుగాక. వివేకము సద్భావము వోరిమియున్నగు సుగుణములను సర్వేశ్వరుడు మీకు సమృద్ధిగా నొసగుగాకయని ప్రార్థించుచున్నాను.

అనంతరము సభా ప్రతినిధులకును, అధినివేశామాత్యులకును ఆంగ్ల మంత్రి బృందమునకును సెలవొసగి సార్వభౌముడు సభా భవనమును వీడెను.

అనంతరము రౌండుటేబిల్ మహాసభకు బ్రిటిషు సామ్రాజ్య ప్రధానామాత్యులగు రామ్సె మెక్డొనాల్డుగారధ్యక్షులుగ నుండవలయునని, పటియాలా మహారాజాగారు కోరిరి. ఆగాఖాన్ సాహెబ్ ఆమోదించిరి. కరతాళ ధ్వనులమధ్య మెక్డొనాల్డుగారు అధ్యక్షపీఠము నలంకరించి దిగువ ప్రారంభోపన్యాసము గావించిరి.

అధ్యక్షుని ప్రారంభోపన్యాససంగ్రహము

భారతరాజకీయాభివృద్ధిలో ఒక విలక్షణమగు కాలస్థితి ఇపుడేర్పడెనను విషయమును మనమందరమును యేకీభవించి పరిగణించి స్థిరపరుచుటకు ప్రయత్నించుటకే మనమిట సమావేశమైతిమి.

ప్రజలు శాసనోల్లంఘనమునకు గడంగుట హానికరము. సాంఘిక మనస్తత్వమే సక్రమాభివృద్ధి కంతటికిని మూలాధారమైయున్నది. స్థిరమగు దేశీయ పరిపాలనమంతయును దానిపైననే ఆధారపడియున్నది. శాసనోల్లంఘనము యీ సాంఘిక మనస్తత్వమును నిర్మూలించును.

అభిప్రాయములలో తీవ్రములగు విభేదములిప్పటికిని కనబడుచునేయున్నవి. పరస్పర లాభములకు తీవ్రతరమగు సంఘర్షణ మేర్పడియున్నది. వీటికి సామరస్యమును గలుగజేయుట కిప్పటి వరకును యెంతమాత్రమును సాధ్యపడి యుండలేదు. మన సమస్యలకు హానికరములగు విషయములను గూర్చి మనమిపు డాలోచింపగూడదు. మనము చర్చింపవలసిన విషయములలో స్వాతంత్ర్య నిర్మాణమునకును అభివృద్ధికిని సంబంధించిన సకలాంశములును గూడ నిమిడియున్నవి.

ఇండియా దేశమునందలి సంస్థానాధిపతుల ప్రతినిధులును బ్రిటిషు ఇండియా ప్రతినిధులు కలసి ఆలోచించుట కిదియే ప్రారంభమగుటచే కాలక్రమమున ఇండియా దేశమంతయును యేకరాజ్యము కాగలదనుట కిది సూచకమగుచున్నది.

బ్రిటిషు యిండియా ప్రతినిధులలో వేరువేరు తెగలవారును భిన్నభాషలను మాటలాడువారును భిన్నములగు లాభములను కోరువారునుగూడ కలరనుట నిజమేయైనను భారతదేశమునకును బ్రిటను దేశమునకును చిరకాల సంబంధము కలిగియుండుటచే భారతదేశమున యేకభావము కడుశీఘ్రముగ కలుగజేయవలెను నాసక్తి అప్రతిహతముగా నేర్పడెనని గూడ నేను స్పష్టముగా గ్ర

గ్రహింపగలిగియున్నాను. బ్రిటిషు దేశీయులు వర్తకముకొరకు మొదటిసారి భారతదేశమునందడుగిడుటకు పూర్వమే అదేశమునందలి పాలకులును తత్వజ్ఞులును గూడ భారతీయుల యేకభావమును గూర్చిన ఆశయములనే గలిగియుండిరి.

ఈ సభలో పాల్గొనుచున్న బ్రిటను దేశ ప్రతినిధుల మగు మేము భారతీయులము కాకపోయినను భారతదేశ గౌరవమునే కోరుచున్నాము. బ్రిటిషు కామను వెల్తునందు భారతదేశము అభివృద్ధిని బడయునట్లు చేయవలెనను దృఢసంకల్పముతోనే అన్నిపక్షములవారకును ఒక్కచోట ఒక బల్లచెంత గూర్చుండి ఆలోచింప బూనిరను విషయమొక్కటియే ఆ ఫలితమును బడయుటకు తగిన అభివృద్ధికి నిశ్శంకమగు నిదర్శన మగుచున్నది. ఈసభలో తప్పక యేకీభావము కలుగునను నమ్మకమునుగూడ కలిగించుచున్నది. వెనుకకోపమువలను అజ్ఞానము [అంధత్వము] వలనను దుశ్చింతతోను పలుకబడిన వాక్యము లన్నిటిని మనమిచట మరచుటయే ముఖ్య కర్తవ్యము.

బరోడా మహారాజు ఉపన్యాసము

హైందవ సంస్థానముల ప్రతినిధి వర్గమువారి తరఫున వీరిట్లుపన్యసించిరి:

ముఖ్యమైనటువంటి సమావేశము లెన్నియో చరిత్రప్రసిద్ధమగు నీమందిరములో నిదివరలో జరిగియున్నవి. అయినను, ఇండియాదేశము యొక్క కోట్లకొలది ప్రజలయొక్క శ్రేయస్సు, సంతుష్టి, బ్రిటిషు సామ్రాజ్యముయొక్క యౌన్నత్యము నిమగ్నమైయుండు సమస్యలను గాంచు నేటి యీ దృశ్యము బ్రోలిన తరుణ మెన్నడైన నింతకుముందు గాంచి యుండెదమా యని నేను సందేహించుచున్నాను.

హైందవ సంస్థానాధీశుల యొక్కయు, హైందవ ప్రజా సామాన్యము యొక్కయు యాశయముల నెక్కుడుగ సఫలపరచుట చేతనే ప్రసిద్ధిగాంచిన విక్టోరియా మహారాజ్ఞియొక్క ప్రకటనయందలి విశాలభావములను సార్థకపరచుటకు వీలుండును. అట్టి యున్నత లక్ష్యమును బొందుటకు మనమెల్లరము పరస్పర విశ్వాసము గల్గి, హృదయపూర్వకముగ ప్రయత్నముల గావించెదముగాక.

హైదరాబాదు ఉపన్యాసము

సార్వభౌముని యుపన్యాసము స్వకీయమగు సానుభూతితో నిండియున్నది. ఆసానుభూతినిగాంచి ప్రతిహైందవుని హృదయమందును తదనుగుణమగు భావ ముదయించును. ప్రతినిధు లెల్లరకును సార్వభౌముని యుపన్యాస ముత్సాహజనకముగను, మార్గసూచకముగను నుండును. నిజాముగారు తమకుగల బిరుదములయందు "బ్రిటిషు ప్రభుత్వముయొక్క విశ్వాసపాత్రుడగు మిత్రరాజు" యను బిరుదమును అత్యుత్తమ శ్రేణికి జెందినదిగ భావించుచుండిరి. నూట ఏబది సంవత్సరములనుండియు, సంధి యొడంబడికలు పెక్కును "శాశ్వతమైత్రి" యను నాశయమును నిజాము వంశీయులు దృఢముగ గలిగియుండిరి. హైదరాబాద వలెనే తదితర సంస్థానములును నా యాశయమును పాటించుచుండెను. సంస్థానాధీశులకు బ్రిటిషు సామ్రాట్టుతోగల ఆయనుబంధము నేరుగా చెడగొట్టలేని బ్రిటిషు సామ్రాజ్యప్రజలకును, ప్రపంచమంతటికిని సూక్ష్మగ దెలుపగలను. అయినను, తమ సరిహద్దులలో సంపూర్ణ పరిపాలనాధికారమును గలిగియుండు సంస్థానములు బ్రిటిషు ఇండియా ప్రజలయొక్క యాశయములయెడ పరిపూర్ణమగు సానుభూతిని గల్గి, రౌండుటేబిలు సమావేశ ఫలితముగనే విశాలభారత మేర్పడునని వారాశించుచుండిరో యా యాశయమునంసిద్ధులుగనుండ వీలుగలదు. ఇట్టి యుద్దేశమును గొనియే మేమును మా దేశమునకు వచ్చియున్నాము. మా దేశమునకు సంతుష్టి యొసంగగల రీతిని దానియొక్క యాశయములను సఫల పరచుటకు మన్మిదుర్గోన సమస్యలను పరిష్కరించుటలో మాశక్తినంతయు వినియోగించి సహాయ మొనరింపగలము. "అన్ని జాతులవారును, అన్నిమతస్థులును, సామ్రాజ్యశ్రేయస్సుకొరకై స్వకీయ గుణసంపత్తి కనుగుణమగు ప్రత్యేక సహాకారమును నెఱపగలరు. సంస్థానములు పూర్వకాలమునాటిదగు విజ్ఞానమును, సాంప్రదాయములను గల్గియున్నవి. ఆయోజలలో ఇండియా మనజాతియందు గౌరవస్థానమును గలిగియుండెను. మాపాలుగా సమర్పింపగల యీధనము యల్పమగునది కాదనియే తలంతును. బహుళ్లివ్వ మగు మా ధర్మమును నిర్వహింప విన్రములమయి భగవంతుని సాయమును నమ్మి యత్నించుచున్నారము.

నిజాము ప్రభువుగారి సందేశము

మహాఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు జార్జి చక్రవర్తిగారికి అభినందనములు దెలుపుచు రౌండుటేబిలు మహాసభగూర్చి ఈ తంతినంపిరి.

హిందూ దేశముయొక్క కష్టములు నివారణయగుగాక. భారతదేశము చక్రవర్తిగారి ఛత్రక్రింద బ్రిటిషుకామన్ వెల్తుయొక్క ముఖ్యభాగము గానుండి వర్ధిల్లుగాత!

సార్వభౌముని యుత్తరము:

సార్వభౌముడు నిజాము ప్రభువుగారి తంతికి కృతజ్ఞత తెలుపుచు ఈజవాబు పంపిరి:— ఈ సభజయప్రదముగానగుటకు మీవలెనే నేనుకూడ నాకాంక్షించు చున్నాను.

గౌ॥ వి. శ్రీనివాసశాస్త్రిగారు

భారతదేశమునకు శాంతితో సంతృప్తిని జేకూర్చి ప్రపంచమున భగన్నిర్ణీతమగు స్థానము నలంకరించుట కవకాశ మొసగు మార్గమును గనుగొనుట కీమహాసభ అన్నిపక్షముల వారికిని అవకాశ మొసగగలదు. ఈ సమయమున ప్రతివారును ధైర్యముతో దాపరికమేమియు లేకుండునట్లు తమ హృదయములను విప్పి మాటలాడు టవసరము. ప్రతివారును యావద్భారత శ్రేయస్సునే తమ దృష్టియందు ప్రధాన లక్ష్యముగ నుంచవలెను.

కాశ్మీరు మహారాజుగారు

భారతీయులమును, మాతృదేశారాధన పరులమును అగుటచే ఇతర భారతీయులవలె మేము గూడ మా మాతృదేశమునకు బ్రిటిషు రాష్ట్రకూటమునందు ఇతర దేశములతో సరిసమానమును; గౌరవప్రదమును అగు స్థానమును సాధించుటకు స్థిరచిత్తులమై యున్నాము. ఈ సమావేశము నిష్ఫలమగుట ఆంగ్లదేశమునకుగాని, భారతదేశమునకుగాని, క్షేమకరముగాదు.

ఈసభ ఫలప్రదమైనయెడల భారతదేశమేగాక ఆంగ్లదేశముగూడ చాల లాభమును బడయగలదు.

యుబహేగారు (బర్మా)

బర్మా పరిస్థితులు ప్రత్యేకమైనవనియు, ఐనను ఈ సమావేశమున జరుగు చర్చలను, భార్మా రాజకీయాభివృద్ధికి తోడ్పడునను విశ్వాసముతో ఇచటికి వచ్చితిని. అచిరకాలములోనే బర్మా గూడ బ్రిటిషు రాష్ట్రకూటమి యందితర రాష్ట్రములతో సరిసమాన హోదాను గౌరవ ప్రతిపత్తిని బడయ గల్గుదుమని విశ్వసించుచున్నాను.

జిన్నాసా॥

భారత దేశమునకు స్వపరిపాలన వదవి నొసగుటయే సార్వభౌముని ప్రకటన యందు సూచింపబడిన విధానము ప్రకారము ప్రస్తుతము విచారింప వలసిన సమస్యయని స్పష్టీకరించియుండిరి. ఆ ప్రకటన లిపుడు అనుష్ఠానమునకు దేవలెనని భారతదేశము గోరుచున్నదనువిషయమును గుర్తింపవలసి యున్నది.

భారతీయులతో పాటు, సంస్థానాధీశుల ప్రతినిధులు గూడ నీసభ కాహ్వానించుట చాల సంతోషకరము. ఈ సభ కరుదెంచిన అన్ని జాతులవారును పక్షములవారును అన్యోన్య సద్భావముతో తమశక్తిసామర్థ్యముల నన్నిటి నుపయోగించి, సభను జయప్రద మొనర్చెదరని నమ్ముచున్నాను.

కార్యక్రమము సలహాకై సంఘము

ఉపన్యాసములైన తరువాత సభాకార్యక్రమము కొలదికాలములలోనే పూర్తియయ్యెను ఆంగ్లప్రధానామాత్యుని ప్రతిపాదనమున సభాభవిష్యత్కార్యక్రమమునుగూర్చి సలహా నిచ్చుటకు ఆళ్వారు మహారాజా, పెడ్జివుడుబెన్, బికనీరు మహారాజా, సర్ హైదరి, మిర్జాఇస్మాయల్, జయకర్, జిన్నా, బి. యస్. మిత్రా, రీడింగు ప్రభువు, సప్రూ, శాస్త్రి, షాఫీ, ఉజ్జర్‌సింగుగార్లతో గూడిన ఒక ఉపసంఘము నిర్ణయించుటకు అంగీకరింపబడెను. నాటి కార్యక్రమము౹తయు ౧౦ నిమిషములలో పూర్తియయ్యెను. అంతట మహాసభ నవంబరు 17 సోమవారమునకు వాయిదా వేయబడెను.

సమకాలికాభిప్రాయము

కాంగ్రెసు సూచనలు

బ్రిటిషు సామ్రాజ్యములోను, ప్రపంచములోను భారతదేశ వ్యాపారము ముఖ్యమైనది. భారతదేశము ప్రపంచములో ఎగుమతి దిగుమతులలో గొప్పది. ఈదేశ వర్తకము క్షీణించిన ప్రపంచమునకే నష్టము కలుగును. ఈవిషయము బ్రిటిషువారికే కాక ప్రపంచమునకుగూడ దెలియును. బ్రిటిషు సామ్రాజ్యముయొక్క కొనుశక్తి తగ్గిన ప్రపంచముయొక్క విక్రయ సౌకర్యము లు క్షీణించును. కనుక భారతదేశము ప్రపంచముయొక్క సంపదకు ముఖ్యాంగము. కాని ఈవిషయమును బ్రిటిషు అర్థశాస్త్రజ్ఞులు అంగీకరించరు. కాని కాంగ్రెసుప్రయత్నమువలన బ్రిటిషువారికీసంగతి తేటపడగలదు. భారతదేశకాంగ్రెసు సంఘము సేవింగ్సుబ్యాంకులనుండి నిలువ సొత్తములరాబట్టుకొనుటకును, పోస్టుఆఫీసు కాషు సర్టిఫికేట్ల రద్దుచేయుటకును, గవర్నమెంటు ట్రెజరీబిల్లులకొనకుండుటకును, దేశీయుల కోరుచున్నది. కాని వీనిగూర్చి చాలమంది గ్రహించుటలేదు. దీనివలన ప్రభుత్వము సాగకుండయగును. ఇంతియకాక కాంగ్రెసుసంఘము దేశీయుల బంగరుసోనె నిలువ చేయుటకు కోరుచున్నది. ఈవిధముగ నిలువచేసిన అది నిజమైన ధనముగనుండును. దీనిని క్రయవిక్రయములకై యుపయోగించిన ధనమగును. లేనిచో ఇదియొక అనుపయోగమైన లోహముగనుండును. కాని కాంగ్రెసు యుద్దేశమిట్లుకాదు. వారు దేశీయవర్తకాభివృద్ధికై వెచ్చించుటకై కోరుచున్నారు. ఇంతియకాక కాంగ్రెసుబ్యాంకులనుండి రాబట్టుకొనిన ధనమును సద్వినియోగముగూర్చి యేదేని పద్ధతిసూచించినచే లాభప్రదముగనుండును. లేనిచో పైసూచనలు వ్యర్థమే యగును.

మహాఘనతవహించిన శ్రీనిజాం ప్రభువుగారు నిజాం రాష్ట్రములోని పరిశ్రమల అభివృద్ధికై ఒక కోటిరూపాయలు మాత్రమే ఏర్పాటు చేసినారు. ఇది గొప్పమొత్తమే. అయినను ఈధనమును సద్వినియోగపరచుటకు వీరు పెక్కుఅనుభవజ్ఞుల నియమించియున్నారు. కాంగ్రెసుసూచన ప్రకారము కోట్ల కొలదిరూపాయల సద్వినియోగపరచుటకు రాత్రింబగలు ప్రయత్నించునట్టి పెక్కు నిపుణులు కావలసియుండును. ఒక రాష్ట్రమున ఒక కోటి ధనము సద్వినియోగపరచుట కష్టముగనుండ భారతదేశమందంతట కోట్లకొలది వ్యవహారాదులలో యుంచుట యనసేమి యర్థము? కనుక ఈ విషయమున అందరు బాగుగ ఆలోచించవలసియున్నది.

(బిసినెస్)

విశేష పలకకు సూచన

(౧) కులకాంత (శ్రీ స్త్రీచిత్ర సంభాషణ (౩) చక్రం (ప్రకటింపబడవు) (౪) దీపావళి దీవికలు (ఇప్పుడు ప్రకటించుట ఆవశ్యకము) (౫)బహిరంగసభల నిర్బంధము (సంతకము లేదు గాన ప్రకటింపబడదు)

మోతీలాలుగారి కుమార్తె అరెస్టు

50 రూపాయల జుర్మానాను యెవ్వరో చెల్లించుట

శ్యామకుమారీ నెహ్రూకన్య, పండిత మోతీలాలు నెహ్రూగారి కుమార్తెయగు కృష్ణానెహ్రూ కన్య, పండితసుందరలాల్, కేశవదేవ్ మాలవ్యా, మన్‌జర్ అలీసోక్త పటూగారలందరు 50 రూపాయిలు జుర్మానా గాని లేక 1 నెల విడిఖైదుగాని యనుభవింపవలసినట్లు ఆజ్ఞాపింపబడిరి. అక్రమ సంఘములో సభ్యులైనందున వారికీ పై శిక్షలు విధింపబడెను.

గతివారము జవాహరలాల్ వారమును జరుపు సందర్భమున నెహ్రూకుటుంబమునకు జెందిన యిద్దరుస్త్రీలు అక్రమసంఘసభ్యులను నేరముపై అరెస్టు చేయబడిరి. వీరు, అలహాబాదు హైకోర్టులో న్యాయవాదియు శ్రీమతి ఉమానెహ్రూసతి కుమార్తెయునగు శ్యామకుమారీ నెహ్రూగారును, పండిత మోతీలాలు నెహ్రూగారి చిన్నకుమార్తెయగు కృష్ణానెహ్రూగారును నైయున్నారు. ఇటీవల ఉమా నెహ్రూసతి కాంగ్రెస్ నియంతగా నియమింపబడెను.

మోతీలాలు నెహ్రూగారి ప్రకటన

పండిత మోతీలాలునెహ్రూగారు యీక్రింది ప్రకటనకు గావించినారు:— అకస్మాత్తుగా అరెస్టుచేయబడి, బూటకమగు విచారణ జరిగినతరువాత నాకుమార్తెయగు కృష్ణానెహ్రూపై విధింపబడిన 50 రూపాయిల జరిమానాను యెవ్వరో కట్టిరని నేనిప్పుడే వింటిని. ఈవార్త నిజమేయైనయెడల ఈ పురుషు డెవ్వడో నాకును, నాకుమార్తెకును దేశమునకును మితిలేని అపచారమును గావించినవాడగుచున్నాడు. ఇతనిపేరు చాలకాలము దాగియుండజాలదు మరియు నాయెడలను, నేను చేసిన కించిత్తు దేశసేవయందు నాదేశీయులకు యేమైన గౌరవలేశమున్నచో ఈపురుషుని వారు నా ప్రబల శత్రువుగాను, దేశద్రోహిగాను తలచి, అతనియెడల తగువిధమున ప్రవర్తించెదరుగాక యని కోరుచున్నాను.

రాబోవు ఆంధ్రమహాసభ

(ఒకరు)

ద్వితీయ ఆంధ్ర మహాసభకు ఇంతవరకు ఆహ్వానము రాకపోవుటచే ఎక్కడ జరుగునోయని ఆంధ్రులెల్లరు ఎదురు చూచుచున్నారు. రెండునెలల క్రిందటనే గోలకొండ పత్రికయందు రాబోవు ఆంధ్రమహాసభ ఎక్కడ అను శీర్షిక ఆంధ్రాభిమానిచే ప్రచురింపబడెను. అందు హనుమకొండ మహబూబునగరము, చందూరులలో సూచించిరి కాని ఆయా ప్రాంతముల నుండి ప్రత్యుత్తరముగాని ఆహ్వానముగాని వచ్చినటుల కనుపింపదు.

అవకాశము నెవరుపయోగించుకొందురో ఎవరు వాంఛజేయుదురోయని ఎదురుచూచుచుండగా కార్తీకమూలు గోలకొండ పత్రికయందు దేవరకొండ తాలూకాలోని ఒక ఆంధ్రపుత్రు డాహ్వానింపనున్నాడని కర్ణాకర్ణిగా వినవచ్చుచున్నది యని ఒక జిజ్ఞాసువుచే వ్రాయబడెను. అది చూచినప్పటినుండియు ఆ యాంధ్రపుత్రు డెవరా? యని ఆలోచనా నిమగ్నుడనై విచారించుచు నేడు తెలుసుకొనగలిగితిని.

వారెవరా?

ఎవరోకాదు. ఆంధ్రులందరికిని చిరపరిచితులును ఆంధ్రాభిమానులను ఆంధ్రులలో ప్రముఖులును గొప్పలు దేశముఖులును, అగు శ్రీయుతులు తేనేపల్లి నరసింహారావు కొండలరావుగార్లు.

ఆలోచన

శ్రీయుతులు ఆంధ్రమహాసభ నాహ్వానింప నిశ్చయించుకున్నారు కాని తాలూకాస్థలమగు దేవరకొండయందు జరుపవలయునా? స్వగ్రామమగు గొప్పలునందా? యను విషయ మాలోచనలో యున్నది త్వరలోనే స్థలనిర్ణయము కాగలదు స్థలనిర్ణయ మయినతోడనే ఆహ్వానసంఘమేర్పరచి పనులు ప్రారంభించెదరు,

కీ॥ శే॥ రావుబహదురు
డి. లక్ష్మీనారాయణగారి మరణశాసనము

ఈనెల 6 వ తేదిని బహిరంగపరుచుట

కీ. శే. రావుబహదురు డి. లక్ష్మీనారాయణగారు తమకుగల యావదాస్తిని అనగా 40 లక్షల రూపాయలను ధర్మకార్యముల కొసగుచు మరణశాసనమును వ్రాసిరి. ఈనెల 6 వ తేది గురువారమునాడు దానిని బహిరంగపరచిరి.

1. సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటికి లక్ష రూపాయిలు.

2. లక్ష్మీనారాయణగారి భార్యకు రెండులక్షల రూపాయిలు.

3. ఇతరధర్మములకు 1,14,000 రూపాయలు.

4. నాగపూరు విశ్వవిద్యాలయమున చదువుచున్న విద్యార్థులలో మధ్యరాష్ట్రములలోను బీరారులోను ఆరేండ్లను తక్కువకాకుండ నివసించుచున్నవారికి అప్లయిడు సైన్సుకు కెమిస్ట్రీని నేర్పుటకు ఆవిశ్వవిద్యాలయమునకు 33 లక్షలు.

నాగపూరు డిప్టీ కమీషనరును గవర్నమెంటు స్టాండింగు కౌన్సిలును ట్రస్టీలుగ నియమింపబడిరి." అని నాగపూరు సంతరి హితవాదపత్రిక ప్రకటించెను.

గుజరాత్ రైతుల నిశ్చయము

పోలీసు వేషములతో దొంగలు ప్రవేశించుట

చంటిబిడ్డను క్రిందపరుండబెట్టి పోలీసువారు ఊయెలను గొంపోవుట.

బోర్సద్ మోహన్లాల్ దారును అరెస్టు చేసి (బరోడా పోలీసువారు) మరల విడిచిపెట్టిరను వార్త పెక్కు గుజరాతి ఇంగ్లీషు పత్రికలలో ప్రకటింపబడినది గాని యీ వార్త నిజమైనది కాదు. వెనుక, బరోడా సంస్థానములోని బోచిసవా గ్రామమునకు చెందిన ప్రభాతేసూరా అను నతడు ఆ గ్రామములో బోర్సద్ పోలీసువారి చర్యలను గూర్చి బరోడా ప్రభుత్వమువారికి ఒకఅర్జీ దాఖలు చేసియుండెను. అందుపై ఈ యంశమును గూర్చి విచారించుటకై బరోడా సంస్థానపు టుద్యోగులను కైరా, బోర్సద్ ఉద్యోగులును కొందరు పెట్లాడ్ (బరోడా) గ్రామములలో సమావేశమైరి. ఇదియే మోహన్లాల్ దారు అరెస్టుగా భ్రమింపబడినది. ఈ సమావేశముయొక్క ఫలితమింకను తేలలేదు.

ప్రముఖులు బోర్సదును చూడబోవుట

కొన్నిరోజులనుండియు చాలమంది బొంబాయి ప్రముఖులు ఇచ్చటి స్థితిగతులను ప్రత్యక్షముగా తెలిసికొని పోవలయునని వచ్చి గ్రామములలో సంచారము గావించుచున్నారు. గ్రామములన్నియు శూన్యముగానున్నవి. మొట్టమొదట వజ్రాల వ్యాపారస్థుల సంఘమువారును, మూల్జి జెథామార్కెట్ వ్యాపారస్థులునుకొందరువచ్చిరి. వారు రైతులవద్దకు బోయి "పన్నులను చెల్లించి హాయిగా గ్రామములలో నెందుకుండకూడదు మీ బంధువులు పన్ను చెల్లించి నైచిన మీరేమి చేసెదరు" అనిఅడిగిరి.

గాంధి మహాత్ముడును, ఇతర నాయకులును విడుదల గావలయుననియు వారియాజ్ఞ దీసికొనియే కాని పన్నులను చెల్లింపమనియు వారందుకు బదులు చెప్పిరి. ఇంక బంధువులెవ్వరైన చెల్లించెదరన్నచో, అట్లు జరిగినప్పుడు తమ కింక వారితో సంబంధ ముండదనిరి.

"నా భర్త జైలు కష్టముల ననుభవింపలేకున్నచో, అతడు వచ్చి యింట నుండవచ్చును. నేనును నాబిడ్డలు అతని స్థానమున జెయిలుకు బోయెదము. కాని పన్నిచ్చుటమాత్రి మెన్నడును జరుగదు" అని పన్నీయనందుకు అరెస్టుచేయబడిన యొకరి భార్య సమాధానము చెప్పెను.

పలంపురుకు శిక్షలు

జంబూసర్ తాలూకాలోని కావ్బి గ్రామమునుండి వచ్చిన 11 మందిపై చాలరోజులనుండియు కేసు జరుగుచుండెను. నిన్న కేసు ముగిసినది. 6 నెలలకు పూర్వ మెప్పుడో వీరందరును స్వరాజ్య లవణమును తీసికొని పోనియకుండ పోలీసువారి కడ్డుపడిరని వీరిపై నేరము మోపబడినది. వీరిలో చోటేలాల్ యనునతనికిఒక యేండ్ల కఠిన శిక్ష విధింపబడినది. తక్కినవారి కందరికిని చెరి 6 నెలల కఠినశిక్ష విధింపబడెను.

డాక్టర్ చందూలాల్ గారిస్థానమున దేవాచ్ శిబిరములో పనిచేయుచున్న శ్రీయుత కాంతిలాల్ మెహతాగారికి 6 నెలల కఠినశిక్ష విధింపబడినది. మెహతా గారు గుజరాత్ విద్యాపీఠమునకు జెందినవారు.

పోలీసు వేషములో దొంగలు

ఈ నెల 4 వ తేదీనాడు అర్ధరాత్రివేళ 15 మంది దొంగలు పోలీసు దుస్తులతో, తుపాకులను ధరించి వచ్చి దంతాలీ (బరోడా) గ్రామమునందలి లోనున్న నాథలాల్ అంబియదాస్‌గారి యింటిపై బడిరి. నాథలాల్ గారు బోర్సద్‌నుండి వచ్చి ఒక కుటీరములో నిచ్చట నున్నారు. వారికిని వారి యతిథియగు మరియొకరికిని దొంగలలో పెనుగులాడునప్పుడు దెబ్బలు తగిలినవి.

బజారులో రైతుల అరెస్టు

వేరె గ్రామవాసులగు నొకరిని వాస్నా గ్రామవాసులగు అంబారాల్ ప్రభుదాస్‌గారిని బోర్సద్ బజారులో సరకులు కొనుచుండగా పోలీసువారు వారి నరెస్టు చేసిరి.


గ్రామములలో పోలీసు వారి సంచారము

పోలీసువారు సైజుపూర్ గ్రామపు సరిహద్దులలో కనిపెట్టుకొనియుండి రైతులు పొలములలోనికి వచ్చినప్పుడు వారిని పట్టుకొని పన్నీయమన్నచో కొట్టి విడచి పెట్టుచున్నారని తెలియుచున్నది.

కృష్ణ శంకర వ్యాస్ అను సర్కిల్ ఇన్‌స్పెక్టరు కొంతమంది పోలీసులను వెంటబెట్టుకొని ఆయా గ్రామములలో తిరుగుచున్నాడు. సిమార్ గ్రామమునుండి ఆయా రైతుల నీటి గొట్టముల సామానులను పైకి తీయించి పట్టుకొని పోయెను. ఇట్లు తీసికొనిపోయిన సామానుల ఖరీదు మొత్తము రు 8,254 లు ఉండును. ఈ గొట్టములలో నొక దాని ద్వారా సునాయి పట్టణమునకు నీటి సప్లై జరుగుచుండెడిది. కాని పోలీసువారు పై చర్యవలన ఇప్పుడది ఆగిపోయి ఆపట్టణము వారు చాల యిబ్బంది పడుచున్నారు.

ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఇక్షే ఉమ్లే గ్రామములోనికి బోయి అచ్చటివారి పాత్రి సామగ్రిని ఆభరణములను మున్నగువానిని పట్టికొనిపోవుచున్నాడని తెలియుచున్నది. సోమాభాయి అను నతని యింటిలో నొక శిశువు ఊయెలలో పరుండి నిద్రించుచున్నప్పుడు ఆ బిడ్డను నేలపై పరుండబెట్టి పోలీసువారు ఊయెలను పట్టికొని పోయినట్లుగూడ తెలియుచున్నది.





దాసబోధ

[illegible] | [illegible]

శ్రీ [illegible] శ్రీ సమర్థ రామదాసస్వామి [illegible] శ్రీ [illegible] [illegible]

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨ సంఘోద్ధరణము	౦-౮-౦
౩ పంచముల చరిత్ర	౦-౪-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౦-౪-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జేడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములు చితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

కొల్లకు బాలియ్యతులు నూటికి రు ౩ లు,

గోలకొండ బుక్ డిపో
౧౫ ౦౫, తూర్పుబజారు హైద్రాబాదు (దక్కన్)

బ్రాహ్మణ సుదర్శన హోటలు
(Sudershan Hotel)
అఫ్జల్ గంజు హైదరాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యం ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెట్టులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు
1 జి. ఆర్. మూర్తి రబ్బర్ స్టాంపు మేకరు గౌలిగూడ
2 నా. గారిశంకరవర్మ రెసిడెన్సీబజారు
3 కాళిదాసు బి పురోహిత్ ,,
4 సి. ఠర్గా. మెహతా ఫత్తేయ మసీదు ఎదుట గౌలిగూడ
5 ధర్మయ్యచారిగారు భువనగిరి

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన
బలహీనతను పోగొట్టును
బిడ్డలకు బలమునిచ్చి
సౌఖ్యము కలిగించును
ఒక బుడ్డి వెల ౧ రూపాయి
పోస్టు ఖర్చులు ౫ అణాలు
ఎల్ల చోటులందును దొరకును
K. T. DONGRE & Co,
GIRIGAUM, BOMBAY

గోలకొండపత్రిక
తూర్పు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చం

		రు. ౭-౦-౦
అర్ధ	,,	౩-౧౨-౦
విడి పత్రిక		౦-౧-౪

అమృతాంజనము



తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, సత్తువాతము, బెణుకులు, తీపులు, వాపులుఅను గోలకొండకు వజ్రాయుధము.

అమృతాంజనము డిపో
మద్రాసు బొంబాయి

Printed and Published by G Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad Dn Editor K. Balakrishna Reddy.